

# నల్లకళ్ళజోడు

ఈవూరి రోడ్లమీద—మీరు గమనించారో లేదో—చంటి, నేనూ బుజం బుజం రాసుకు తిరుగుతూంటాం. ఎక్కడ చూసినా జంటగా కనబడతాం. సాధారణంగా వాడెప్పుడూ నా కౌగిట్లోనే వుంటాడు. అంటే—వాణ్ని పక్కనించి కౌగలించుకున్నట్టు చుట్టూ చెయివేసి—వాడి కుడిబుజం మీద నా చూపుడువేలు రెడీగా వుంచి నడుస్తాను.

ఆ చూపుడువేలు....చంటికోసం! అది కంట్రోలింగ్ నాబ్‌లా పనిచేస్తుంది.

ఎందుకంటే చంటికో అనారోగ్యకరమైన అలవాటుంది. ఆడపిల్లల్ని చూడగానే తెగినచోట రక్తంలా చివ్వుమంటాడు. ఒప్పుకుంటా! చెడులక్షణం అది. ఈ బలహీనత తప్పిస్తే వాడిలో కొన్ని సుగుణాలుండబట్టి వాణ్ని వదల్లేకపోతున్నాను.

అందమక్కర్లేదు, ఆడపిల్ల కనిపించిందీ అంటే వాడి ఒడ్డూపొడుగుల్లో హఠాత్పరిణామం కనిపిస్తుంది. ఎలా చూస్తాడో చేస్తాడో వూహించలేం.

గుత్తుల భాస్కరరావు

అందుకే అంకుశంలాంటి నా చూపుడు వేలు బలంగా బుజాన్ని పొడిచి వాస్తవం. ఒళ్ళు గుర్తుచేస్తుంటాను పెరుగుతున్న బుడగలో గాలితీసేసి రప్పున పేలకుండా జాగ్రత్త పడుతుంటాను

లేకపోతే చంటి చర్మం, వాడి సావాసదోషానికి నా చర్మం —— ఊళ్ళో వాళ్ళ పాటికి ఒలిపించి కిర్రుచెప్పులు కుట్టించు కొనేవాళ్ళు

చంటికి ఈ వూళ్ళో ఏ వీధిలో, ఏ డోర్‌నంబర్లో ఏ ఆడపిల్ల వుందీ, ఎప్పుడు పుట్టిందీ, ఎలా పెరిగిందీ, ఏం చదువు కుందీ, హృదయం ఖాళీగా వుందీ, లేందీ, ఆమెమీద ఎవరెవరు ఆశలు పెట్టుకుందీ అంతా కరతలామలకం వెనకనించీ కూడా చెప్పగలిగే ఎక్కాల్లా సులభంగా చెప్పగలడు——నిద్రలోనైనా

వాడు ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ ఈవూరి గరల్స్, వాడి హృదయం పర్వతమంత తేనెతుట్ట దాన్లో మల్టీమిలియన్ అర లున్నాయి ఒకో అరకి ఒకరు చొప్పున ఎందరో అమ్మాయిలు ఎందరున్నా నిత్యం మరొకరికి చోటు పుష్పక విమానంలా

అమ్మాయి వోణీ కట్టింది లగాయతు పరిశోధన ప్రారంభించి పరిశీలించి వెంటాడి వేధించి విసిగిపోయి ఆ పిల్ల పెళ్ళితో వాడి అన్వేషణ పూర్త వుతుంది పెళ్ళి అయిన తక్షణం — ఒక్క క్షణం మాత్రం మౌనం పాటించి వెంటనే కోలుకుని ఆ పిల్లని తన మనో వీధిలోంచి బరబర ఈడ్చి నెట్టేస్తాడు పరిశీలకులు 'అదో మంచి లక్షణం సుమా' అని వ్యాఖ్యానిస్తారు

చంటికి తెగని క్రాస్వర్డ్ పజిల్లా ఒక కొత్త యువతి తగిలింది ఈ మధ్యే ఈ వూరొచ్చింది

వయసు ఇరవై మించదు

పేరు తెలియదు

నిజమే అందంగా వుంటుంది

మొదట వాడు ఆమెని చూడగానే నా కౌగిలికి యిరుకై పోయాడు నాచెయ్యి విడిపించుకుని ఫ్రీగా కదిలి ఒళ్ళు విరుచు కుని ఆమెని గుచ్చిగుచ్చి చూడసాగాడు

"కొత్తగా వచ్చింది కాబోలు" అప్రయత్నంగా అనేశాడు

ఎదుటి అమ్మాయి అందం అంచనా కట్టాలంటే చంటి కళ్ళు చదవగలిగితే చాలు చాలా సులభం

వాడి అతిశయానికి ఆశ్చర్యపడి నేనామెని స్పష్టంగా చూడాల్సి వచ్చింది

బస్టాప్‌లో బస్ కోసం నిరీక్షిస్తుంది

మహా గ్రంథానికి కవర్‌పేజీలా నుదురు


కవర్‌పేజీ మీద చిత్రంలా నుదుట తిలకం

పంచదార చిలకముక్కు

ఆకర్షణ కోసం కాపింత బరువుకోసం కొట్టువాడు తడిపిన టొమాటోల్లా సహజంగా పెదాల రంగు

'ఎందుకొచ్చిన గొడవరా బాబూ' అని మూతి ముడుచుకోకుండా కామన్‌గా కట్టెదుట ప్రపంచంతో సామరస్యమైన పొత్తు లాంటి మందహాసపు ముద్ర మొహం మీద

మొహానికి మాచ్ అవుతూ చక్కని




శరీరం

మించి—మంచి ఛాయ

మరి కళ్ళు?

అక్కడే ఫుల్‌స్టాప్ చంటి కూడా కళ్ళవంక ప్రశ్నార్థకంగా చూసాడు

కలువలంత కళ్ళకి చెరువులంత అద్దాలు! నల్లద్దాలు 'కలువలంత' అనేది ఊహ కళ్ళు కనబడందే విశాలమైన పచ్చటి మైదానం లో చొరనీకుండా చుట్టూ ముళ్ళకంచెలా— కళ్ళని పూర్తిగా కప్పేస్తూ నల్లద్దాలు

"కళ్ళేమిటి? ఆ చూపులేమిటి? చూపులెటు? పాలసీ ఏమిటి ఆమె విదేశాంగ విధానం ఏమిటి (చంటికోడ్) ఏమీ తెలీనివ్వకుండా కళ్ళజోడు" చంటి గొణిగాడు

"తెలివైన ఆడపిల్ల" అన్నాను

"దారుణం కళ్ళజోడు పెడితే వివరాలు ఎలా తెలుస్తాయి"

"ఎందుకు తెలియాలి?"

"వ్యక్తిత్వం కొలవద్దా? సంస్కారం అంచనా కట్టవద్దా?"

"ఆ అమ్మాయి వ్యక్తిత్వంతో నీకు పనేవిటోయ్? పుల్లాయ్"

"అలా అనకు బాబాయ్ ఏ అమ్మాయైనా అర్థం కాకపోతే నాకు తిండి సయించదు నిద్రపట్టదు"

"ఎవరూ నీకాలు చెయి మీద కత్తి కట్టలేదు లేకపోతే తిండి నిద్ర అలా వుంచి మందులే ఎక్కి వుండేవి"

ఎదురుచూస్తున్న బస్సు రావడంతో ఆమె ఎక్కిన తక్షణం అది తుర్రుమనడంతో కళ్ళజోడమ్మాయి అదృశ్యమయింది

అసంతృప్తితో చంటి తిరిగి నాకౌగిలి

చేరాడు యిద్దరూ నడక సాగించాం

* * *

కొన్నాళ్ళ తర్వాత—

ఓ ఉదయం మా కౌగిలి జంట పనీ పాటా లేక నడుస్తుంటే—దేవి శ్రీదేవి జంట థియేటర్ల ముందు ఎవరో కనబడి, చంటి బ్రేకుతొక్కాడు కాడికట్టిన ఎడ్లలో ఏ ఒక్కటి ఆగినా చాలు రెండో ఎద్దు కదలదు ఆగిపోయాను నా కౌగిలి విడిపించుకుని చంటి ఆడవాళ్ళ బుకింగ్‌లో వెనకనించి కనిపిస్తున్న ఒక యువతిని చూపించాడు నాకు తగని చిరాకు పుట్టింది "బాబాయ్ ఆమె మిస్ కళ్ళజోడు" అన్నాడు

"యింతమందిలో ఏమిటా అరుపులు" మందలించాను చంటి స్వరం తగ్గించి "సరే చెవిలోకి వచ్చి చెబుతా, ఆమె ఎవరనుకున్నావ్? మిస్ కళ్ళజోడు" అన్నాడు

"ఆమే అని గారంటీ ఏవిటి?"

"నన్ను తక్కువ అంచనా వెయ్యకు బాబాయ్ ప్రస్తుతం ఆమె నా కరంట్ ఎకౌంట్ వంద మందిలో వున్నా గుర్తుపట్టగలను" అన్నాడు

యిక్కడ చిన్న పిట్టకథ చెప్పాలి బాక్‌వ్యూ చూపి మోసపోయిన వాళ్ళలో చంటి కూడా ఒకడు చంటి నిత్యాన్వేషణలో ఒక సాయంత్రం ముందు నడుస్తున్న ఓ కన్నెని చూపి ఎకసక్కాలు మొదలుపెట్టాడు వెకిలి జోకులు విసిరాడు దగ్గరయ్యాక ఆమె కోపంగా తిరిగి చూసే సరికి మంచు పెళ్ళకింద యిరుక్కున్న మనిషిలా బిగుసుకుపోయాడు ఆమె ఎవరోకాదు— చంటి పెదనాన్న గారమ్మాయి, చెల్లెలవుతుంది కోపం మటుమాయం కాగా ఆమె జలపాతంలా నవ్వింది

"ఓరి వెధవన్నాయ్ నీ సంగతి తెలుసురా ఎవరికీ చెప్పనులే యిప్పటికైనా బుద్ధి తెలుసుకుని ఈ బుద్ధి మానుకో" అని గడ్డిపెట్టింది ఆ గడ్డి ఆ పూటకే తర్వాత మామూలు చంటికి బుద్ధిచెప్పే సంఘటనలు యిలా చాలా జరిగాయి, కానీ యింగితం ఎలావస్తుంది బలహీనత మళ్ళీ మామూలుగా ప్రవేశించేది—గాయం మానాక తిరిగి వచ్చే చర్మంలా

"బాబాయ్ ఈరోజు మిస్ కళ్ళజోడు సంగతి అటో యిటో తేలిపోవాలి"

"అంటే?"

"ఆ నల్ల కళ్ళజోడులో ఏదో మర్మం ఉంది ఎండైనా వానైనా మబ్బైనా మనకైనా ఆ జోడు వదలదు"

నాకూ తెలీకుండా ఆమెని స్టడీ చేసాడులా వుంది

"ఆమె జోడు వదిలితే మనకేం, వదలకపోతే మనకేం" నేను


"ప్లీజ్ నన్నిలా ప్రశ్నించకు, నిన్ను కన్విన్స్ చెయ్యడం కష్టం"

"అయితే?"

"ఆ కళ్ళజోడు రహస్యాన్ని ఈరోజు భేదించాలి"

"నన్నేం చెయ్యమంటావ్?" అన్నాను అసహనంగా

"ప్లీజ్, మనంకూడ మార్నింగ్ షోకు వెళదాం, ఈ అవకాశం మళ్ళీరాదు"




"వీలుపడదు"

"బాబ్బాబు కాదనకు బాబాయ్"

"ఈ సినిమా చూసేశాను"

"సినిమా కోసంకాదు కళ్ళజోడు!"

"నీ కళ్ళజోడు మండిపోను నా ప్రాణాలు తీస్తున్నావ్"

"ఈ ఒక్కసారి రా నిన్ను మళ్ళీ అడగను దణ్ణం పెడ్తా" పెట్టాడు

నేను చెయ్యగలిగింది ఏ ము ం ది కాదంటే గెడ్డం పట్టుకుంటాడు తర్వాత చేతులు ఆపైన కిందికిపాకి కాళ్ళు పట్టుకున్నా ఆశ్చర్యపడనక్కర్లేదు నేనెప్పుడూ వాడికి లొంగడమే ముగింపు రాస్కేల్ నేను చెయ్యగలిగినవి రెండు ఒకటి వాడ్ని మార్చగలగాలి లేకపోతే అంటిపెట్టుకునివుంటూ అవసరానికి హాస్పిటల్లో చేర్చగలగాలి

నా మౌనాన్ని అంగీకారంగా జమ కట్టుకుని చంటి బాల్కనీ బుకింగ్‌లోకి దూరాడు చిటికెలో రెండుటికెట్లు సంపాదించు కొచ్చాడు

కళ్ళజోడమ్మాయి టికెట్ తీసుకొని మాముందునించి వెళ్తూ ఒక్కసారి కుదిపినట్టు ఆగి కదిలింది కళ్ళజోడు లేకపోతే కన్నుల్లో ఉలికిపాటు కనిపించి వుండేది చంటి వేటని ఆమె పసిగట్టింది అందుకే ఉలిక్కిపడింది

ఆమె లోపలికెళ్ళిన ఐదు నిమిషాలకి చంటి నేను థియేటర్లో ప్రవేశించాం బాల్కనీ చాలా ఖాళీగావుంది ఇది నేను చూసిన సినిమాయే వచ్చి వారం రోజులు కాలేదు డబ్బాలు తిరుగుదోవ పట్టనున్నాయి ఈ చిత్రంలో—యువతీ యువకులు వయసు మైకంలోపడి చెడు తిరు

గుళ్ళు తిరగడంవల్ల అనర్థాలు చూపించా లనుకొని—ఎలా తిరగాలో బాగాచూపించి నట్లయింది! ఏడుగజాల చీరకి బెత్తెడు పైసె కార్డులా — పదిహేడురీళ్ళ భాగవ తానికి అడుగున రెండు నిమిషాల నీతి బోధ

నా ఆలోచనల్లో నేనుండగా చంటి హాలంతా కలయజూశాడు కళ్ళ జోడు అమ్మాయి రెండవ వరసలోవుంది కళ్ళ జోడు మొహానేవుంది చుట్టుపక్కలా ఎవరూ లేరు వెనకకూడా ఖాళీ ఆమె మావంకచూసి తల తిప్పేసుకుంది

వెనకసీట్లు ఖాళీగా వుండడంతో చంటి మనసు ఉప్పొంగింది కళ్ళు ఎగరేసాడు నావంక చూశాడు పెంపుడు కుక్కని పిలిచినట్లు చిటికెవేసి ముందుకు నడి చాడు నేను ఫాలో అయ్యాను గుడ్డిగా

ఆమె వెనకచేరాం చంటి సరిగ్గా ఆమె వెనక కూర్చున్నాడు నా శరీరం మూడున్నర టికెట్‌కి అంకితం చేసి మౌనంగా కూర్చున్నాను మౌనంగా చూస్తున్నా

చంటి గొంతు సవరించాడు దగ్గి ప్రారంభించాడు

"నల్లకళ్ళజోడు ఎవరు ధరిస్తారో తెలుసా?

నేను ఊ కొట్టలేదు-ఈ మాదిరి ధోర ణికి నా సహకారం ఉండదని వాడికి తెలుసు ఆమెకు వినబడేలా గోడనో సినిమా తెరనో ఉద్దేశించి వాగడంప్రారం భించాడు

'నల్ల కళ్ళజోళ్ళు ధరించేది ఎవరో తెలీదా? రాజకీయ నాయకులు పారిశ్రామిక వేత్తలుబడావ్యాపారస్తులు క్రీడాకారులు ఎక్స్ట్రా ఎందుకు వాడుతారోతెలుసా? అదో ట్రిక్కులే! పెద్దవ్యూహం తమ ఎత్తుగడ ఎదుటివారికి తెలీకుండా సంతో షం దుఃఖం ఎదుటివారి మాటలకి రియా క్షన్స్ కనిపించ నివ్వకుండా తీసుకునే జాగ్రత్త కళ్ళలో బిజినెస్ ప్రొడక్షన్ వివరాలు అమ్మకాల గ్రాఫులు ప్రదర్శించ కుండా కళ్ళకి అడ్డంగా ముసుగు!' ఆగాడు

నేనే ఆ అమ్మాయినయితే— షటప్ అని అరిచేవాణ్ని ఓరగాచూస్తే ఆమె మొహంలో కోపంలేదు పైగా పెదాలు అదుపుతప్పి విడివడి చిరునవ్వు జార విడిచాయి ఎంతలోకువ చంటికి ఆలం బన దొరికింది ఆ చిరునవ్వు దొరక పుచ్చుకొని యింకా ఎగబాకాడు


ఎవరై వుంటుందిమె! పొలిటీషి యన్ కాదు పారిశ్రామిక ఆ చార్టులో మనిషికాదు సినీనటి అయుంటుందా, ఊహు సినిమావాళ్ళకీ నల్లద్దాలెందుకు వాళ్ళు సహజంగా నటించగలరు నల్ల ద్దాలు లేనంత మాత్రాన ఎవరికీ దొరికి పోరు"

ఈసారి ఆమెనవ్వు మరింత విస్తృత మయింది పలువరుస లైంలైట్‌లో తళుక్కుమంది అంతలోనే వ్యర్థమైన పెదాల బిగింపు

ఊహు కళ్ళజోడుతోచే పుట్టింది కాబోలు ఎండయినా మబ్బయినా ఎప్పుడూ కళ్ళజోడేనా? గిర కాబోలు"

" 'నవ్వలేదు మౌనం!

"ఫాషన్ కాబోలు




మౌనంకాదు కొంచెం కోపం!

పల్లెటూరి బైతు కాబోలు

కోపం కొంచమల్లా పెరగనారంభించింది

ఇంతవరకూ వెనక్కి తిరగలేదు కోపమైనా—కనీసం కళ్ళుచూపి ప్రదర్శించలేదు ఎంతక్షమ ఇంత సహనం పనికిరాదు నేనయితే వాడి దంతఎరి అంతు చూసేవాణ్ని

"ఆ! దొరికింది క్లూ గుడ్డిది కాబోలు అన్నాడు

ఆమెమొహం వివర్ణమయింది పెదాలు కంఎంచాయి మనసు భగ్గుమందేమో మనిషి ఊగిపోయింది

చివుక్కున తిరిగి నిలబడి

ఛక్!

మని కళ్ళజోడు తీసింది చంటిని చూపి అంత కోపంలోనూ కన్నుకొట్టింది ఆశ్చర్యం

చంటి సీట్లోంచి లేచాడు

మళ్ళీ కన్నుకొట్టింది మరోసారి మళ్ళీ మళ్ళీ పది సెకన్లలో సుమార పదిసార్లు కొట్టింది

ఎవరు గుడ్డి? కళ్ళుండీ నువ్వుగుడ్డి నాకేం బంగారంలాంటి కళ్ళు కాకపో నరాల బలహీనతకొద్దీ ఈ అలవాటు! నీ లాంటి పెధవలు గుండెలు పాడుచేసుకు అపార్థం చేసుకుని పీకలమీదికి తెచ్చుకు వాళ్ళేగానీ— పాపం ఏదో అలవాటు అని సరిపెట్టుకునే దెవరు? సానుభూ చూపే దెవరు! అందుకే ఈ కళ్ళజోడు అని అరిచి తిరిగి కూర్చుంది

చంటి అప్రతిభుడై పోయాడు

నేను శభాష్ అనుకుంటుంటే హఠా విడిగా హాల్లో లైట్లార్పేసి అసలు సినిమా ప్రారంభించారు

అప్పుడు అనుకున్నా ఆమెకళ్ళజోడ పెట్టుకుంది మగవాళ్ళకి భయపడికాదు— జాలిపడి అని □□